18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
25 అక్టోబర్ 2024 | శుక్రవారం | పేజీలు : 9

## మూగజీవులను చంపిన గుర్తుతెలియని దుండగులు

### 10 మేకలు, 20 కోళ్లను అతికిరాతకంగా నరికి చంపారు


బాలాపూర్ మేజర్ న్యూస్(అక్టోబర్ 24): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బడంగ్పేట్ గ్రామం సర్వేనెంబర్ 119 మౌంట్ కర్మేల్ సమీపంలో పొట్టకూటి కోసం జీవనం సాగిస్తున్న పేద కుటుంబం దాదాపు 10 మేకలను, 20 కోళ్లను పెంచుతూ జీవనం కొనసాగిస్తున్నారు. రాత్రి సమయంలో అందరూ నిద్రిస్తున్న



మిగతా 2లో

### కొన్ని సంవత్సరాలుగా నెలకొని ఉన్న

# భూ సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- రైతులంతా సమన్వయంతో ఉండాలి
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- కమిటీలో ఏర్పాటుచేసి భూ సర్వే చేయిస్తాం
- అర్హులైన రైతులందరికీ హక్కు కల్పిస్తాం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24): కొన్ని సంవత్సరాలుగా నెలకొని ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని అల్మాస్ ఖాన్ పెట్లో 1 నుండి 86 సర్వే నంబర్ లకు గాను 1056 భూమి ఉంది. దీంట్లో ఘనపూర్, అంతారం, చిన్నవర్వాల్, రుసుంపల్లి గ్రామానికి చెందిన రైతులు కొన్ని సంవత్సరాలుగా కాస్తు కాలంలో ఉంటూ వ్యవసాయం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు అందకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో అల్మాస్ ఖాన్ పెట్ గ్రామానికి వెళ్ళి రైతులతో మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా నెలకొని ఉన్న భూ సమస్యలను రైతుల సమన్వయంతో పరిష్కరిస్తామన్నారు. ముందుగా 3 కమిటీలను ఏర్పాటు చేసి సర్వే నిర్వహించి నిజమైన రైతులకు పట్టాలు అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..

మిగతా 2లో




### తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై

## చర్యలు ఎక్కడ సార్?

- మున్సిపాలిటీలో అనుమతులు లేకుండా భారీగా అక్రమ షెడ్ ను నిర్మిస్తున్న నిర్మాణాదారులు.
- నిద్రమత్తులో మున్సిపల్, హెచ్ఎండిఏ అధికార యంత్రాంగం
- చర్యలు శూన్యం, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 24) :

2 లో

# ఆరు గ్యారంటీలు ఏమాయే...

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- అభివృద్ధిని అడ్డుకోవద్దు
- రావిర్యాల పెద్ద చెరువు కట్ట పైన జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే
- తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో చెక్కుల పంపిణీలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్న్యూస్(అక్టోబరు 24): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటిలు ఏమాయెఅని, నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని అభివృద్ధిని అడ్డుకోవద్దని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని రవిరాల చెరువుపై జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, తుక్కగూడ మున్సిపల్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ షాదిముబారక్ చె క్కులను ఛైర్ పర్సన్ బరిగెల హేమలత రాజుతో కలసి పంఫిణీ చేశారు.ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసినటువంటి నిధుల్లో భాగంగా అన్ని చెరువులను సుందరీ కరణ నిధులు మంజూరు చేయడం జరిగిందని అట్టి నిధులను అడ్డుకోవడం వల్ల

మిగతా 2లో




కళ్యణ లక్ష్మీ చెక్కులను పంఫిణీ చేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలి

- కడ్తాల్ బటర్ఫ్లైసిటి ఆవరణలో జాతీయ స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో **68**వ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు
- ముఖ్య అతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించిన డిఇఓ సుశీందర్‌రావు, కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి, సి.ఐ శివప్రసాద్‌లు



కబడ్డీ క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న డిఇఓ, మాజీ సర్పంచ్, సి.ఐలు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24): విద్యార్థులంతా విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తాను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించాలని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, కడ్తాల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్‌లు కోరారు. క్రీడాపోటీలు స్నేహభావం పెంపుకు ఎంతగానో దోహదం చేస్తాయని వారు పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని బటర్ఫ్లైసిటి పాఠశాల ఆవరణలో గురువారం జాతీయ స్కూల్ గేమ్స్ సమాఖ్య (ఎస్‌జిఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో 68వ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ఏర్పాటుచేశారు. మండల విద్యాధికారి సత్యానారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ టోర్నమెంట్‌కు రంగారెడ్డి జిల్లాలోని 27 మండలాలకు చెందిన వివిధ పాఠశాలల అండర్ 14-17 విభాగం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా స్థానిక తాజా మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు సి.ఐ శివప్రసాద్, వ్యాయమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డి తదితరులు ముఖ్య


క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతున్న సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు

అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ 68వ ఎస్.జి.ఎఫ్.ఐ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కడ్తాల మండల కేంద్రంలో జరుగడం ఆనందంగా ఉందని, క్రీడాకారులకు మండలంలో ఆతిథ్యం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులైన విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, తద్వారా భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు మెరుగ్గా ఉంటాయని సూచించారు. విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థుల్లో విద్య, క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.జంగయ్య, బటర్ఫ్లై సిటి పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్, పిఇటిలు భీముడు, చంద్రమోహన్, ఉపాధ్యాయులు మల్లయ్య, వివిధ మండలాల పిఈటిలు, ఉపాధ్యాయులు క్రీడాకారులైన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


కబడ్డీ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులైన విద్యార్థులు

# ఆరు గ్యారంటీలు ఏమాయే... మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని మౌలిక సదుపాయాలు దృష్టిలో పెట్టుకొని ఆనాటి ముఖ్యమంత్రి మంజూరు చేస్తే ఈనాడు ముఖ్య మంత్రి అన్నీ కూడా ఆ నిధులు అడ్డుకోవడం జరిగిందని దయచేసి ఇప్పుడైనా ఆనాడు మంజూరైన నిధులు తక్షణమే మంజూరు చేయాలని, అభివృద్ధిని అడ్డుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ సర్కార్‌ని హెచ్చరించారు. కెసిఆర్ అందించిన పథకనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని ,ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిదని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ చెక్కులతో పాటు తులం బంగారం ఎక్కడ అని కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అన్ని రంగాలలో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, కాంగేకార్ మధుమోహన్, ఎరుకల శివకుమార్‌గౌడ్, మౌనిక మహేందర్, బాకీ విలస్, బాదావత్ రవినాయక్, రెడ్డిగళ్ల సుమన్, భవన సుధాకర్, సప్పిడి లావణ్యరాజు, రాజమోని రాజు ముదిరాజ్, తహశీల్దార్ సైదులు, కమీషన ర్ వెంకట్‌రాం,వివిధ పార్టీల నాయకులు


రావిరాల చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న సబితాఇంద్రారెడ్డి

తదితరులు పాల్గొన్నారు.

# కొన్ని సంవత్సరాలుగా నెలకొని ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి


రైతుల ద్వారా వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అర్హులైన రైతులను గుర్తించి కొత్త పట్టా పాస్ బుక్కులు అందించేలా కృషి చేస్తామన్నారు. అధికారులు సర్వే చేయడానికి వచ్చినప్పుడు రైతుల దగ్గర ఉన్న ల్యాండ్ సంబంధించిన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీవో వాసుచంద్ర, ఏడి సర్వే ల్యాండ్ అధికారి రాంరెడ్డి, తహసిల్దార్ మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, రవీందర్ నాయక్, ఆనందం, జంగయ్య, వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


సమావేశానికి హాజరైన రైతులు

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎక్కడ సార్?

మొదటిపేజీ తరువాయి...

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 24) : అక్రమ నిర్మాణాలకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ అడ్డగా మారింది. ఇటు మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు, అటు హెచ్‌ఎండిఏ అధికారులు ఆలన పాలన కరవడంతో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డ్ లోని రాజీవ్ గృహకల్పకు సమీపంలో భారీ స్థాయిలో అక్రమంగా షెడ్డు నిర్మాణం చేపడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు మండిపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా భారీ స్థాయిలో షెడ్డు నిర్మాణం చేపడుతున్న అధికారులు మాత్రం తమకేమి పట్టని రీతిలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందినట్టుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. షెడ్ నిర్మాణాన్ని గతంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిలిపివేసిన నిర్మాణాదారులు మాత్రం మాకెవ్వరు అడ్డు అన్నట్టుగా నిర్మాణాలు యధావిధిగా కొనసాగిస్తున్న అధికారులు మాత్రం అటువైపు చూసిన పాపాన పోలేదు. భూ కబ్జాలు చేసిన, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పిన మున్సిపల్ అధికారులు ఎటు పోయారని స్థానికులు మండిపడుతున్నారు. నిర్మాణదారులు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. కమర్షియల్ షెడ్ నిర్మాణాలకు హెచ్‌ఎండిఏ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. హెచ్‌ఎండిఏ అనుమతులు పొందడానికి లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తుందనే నెపంతో షెడ్ నిర్మాణదారులు డబ్బులు ఆదా చేసుకోవడం కోసం మున్సిపల్ అధికారులను మేనేజ్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఎన్ని ఫిర్యాదులు అందిన తూ..తూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నచితక నిర్మాణాలపై కూల్చివేతలు చేపట్టే అధికారులు ఈ భారీ నిర్మాణం పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

## మూగజీవులను చంపిన గుర్తుతెలియని దుండగులు

### 10 మేకలు, 20 కోళ్లను అతికిరాతకంగా నరికి చంపారు

మొదటిపేజీ తరువాయి... వేళ దొడ్లోకి గుర్తు తెలియని దుండగులు వచ్చి మేకలను అతి కిరాతకంగా గొంతులు కోసి చంపి పారిపోయి ఉంటారని మూగజీవుల యజమాన్యం వి.నరసింహ, వెంకట్, నరసమ్మలు అనుకుంటున్నారు. మూగజీవులను హతమార్చిన దుండగులు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది అని మీర్పేట్ పోలీసులు తెలిపారు.

# గుంతల మయమైన రోడ్డు పట్టించుకునే నాథుడు లేడు



షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 24 ) : షాబాద్ మండల పరిధిలోని అనేక గ్రామాల్లో వర్షం పడిందంటే చాలు అడుగు ముందుకు వేయలేని పరిస్థితి వుంది. అలాంటి గ్రామాలలో ముందు వరసలో వుండే గ్రామం మన్మర్రి. ఆ ఊరికి రహదారి నిర్మాణం చేపట్టలంటే సిఎం లేదా పీఎం లాంటి ప్రధానమైన వ్యక్తులు వస్తే తప్ప రోడ్ వేయని పరిస్థితి నెలకొంది. గత పది సంవత్సరాల క్రితం వేసిన రోడ్ ను మళ్ళీ వేయాలని, రోడ్డు పై పడిన గుంటలని పూడ్చాలనికాని ఏ ఒక్క అధికారికి కూడా కొంచమైనా ఆలోచన కూడా లేదని చెప్పాలి. పరిగి నుండి చేవెళ్ల, శంషాబాద్ వెళ్ళాల్సిన ప్రయాణికులు కూడా మన్మారి గ్రామం నుండి షాద్ నగర్ - చెవెళ్ల రహదారికి వస్తారు. మన్మర్రి చుట్టూ ప్రక్కల ఉన్న అప్పరెడ్డి గూడ,లింగారెడ్డి గూడ, బోడం పహాడ్ గ్రామస్తులు ఈ మార్గం గుండానే ప్రయాణించాల్సిన పరిస్థితి వుంది. అత్యవసర పరిస్థితుల్లో ఇటువంటి రహదారి గుండా ప్రయాణించలంటే ప్రాణాలని అరచేతిలో పెట్టుకొని ప్రయాణించడమే ఇందులో ఎలాటి సందేహం లేదు. దీనికి తోడుగా వర్షం పడిందంటే చాలు చిన్న చిన్న కలువల గుండా ప్రయాణించాల్సిన వర్షం నీరు రోడ్ పైనే ఎక్కువ పారుతుంది. దీని వల్ల ప్రయాణికులు రోడ్డుపై ఎక్కడ గుంతల వున్నాయో,ఎక్కడ రోడ్ వుందో తెలియని పరిస్థితిలో ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఈ సమస్య నుంచి గ్రామస్తులు సమిష్టి ఆలోచన వల్ల ఊరి పొలిమేరలో గ్రామస్తులు సొంత డబ్బుతో రోడ్ కిందనుంచి కల్వర్టు గుమ్ములు వేసుకొని కొంత సమస్య ను పరిస్కరించుకున్నారు. గ్రామస్తులు చైతన్యం హర్షణీయం. ఎన్నికల ముందు రాజకీయ నాయకులు ఉచిత హామీలు ఇస్తున్నారు తప్ప వాటిని నిజంగా అమలుచేయడానికి వారికి మనసు ఒప్పడం లేదనే చెప్పాలి. ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రజా సమస్యల్ని పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రేగొండి హైదర్ ఫామ్ హౌస్‌లో దొంగతనం

- విలువైన వస్తువులను అపహరించిన దొంగలు
- దొంగతనంలో రాజస్థాన్ వ్యక్తులకు స్థానికుని సహకారం ఉన్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్న హైదర్



పెద్దేముల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24)ః పెద్దేముల్ మండల పరిధిలోని రేగొండి గ్రామంలో ఫామ్ హౌస్ లో దొంగతనం జరిగింది. ఈ విషయమై పెద్దేముల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... రేగొండి మాజీ సర్పంచ్ హైదర్ ఫామ్ హౌస్ లో పనిచేయుటకు రాజస్థాన్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు గత నెల క్రితం పనికావాలని హైదర్‌ను కోరగా.. తన గుర్రాలను చూసుకోవాలని వారికి పని అప్పగించినాడు.. కాగా రోజు మాదిరిగానే బుధవారం వారు పనులన్నీ ముగించు కొని అక్కడ స్థానికంగా ఉండే తోటి కూలీ వారితో భోజనం ముగించుకొని అక్కడే పడుకున్నారు. కాగా గురువారం ఉదయం 5 గంటల సమయం లో అదే ఫాంలో పనిచేసే సురేష్ ఈ రాజస్థాన్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు గణేష్ మరియు చిన్నలు కనిపించడం లేదని, ఫామ్ యాజమాని ఐన హైదర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. అక్కడికి హైదర్ వచ్చి చూడగా.... హోమ్ థియేటర్ స్పీకర్, రెండు సీసీ టీవీ కెమెరా లు, బల్బ్స్ 4,హ్యాండ్ బ్యాటరీలు 2, ట్రాక్టర్ బ్యాటరీ, ఎలక్ట్రిక్ బైక్ చార్జర్, సిల్వర్ క్యాన్ లు రెండు, చిన్న సిల్వర్ కాన్ లు రెండు అపహరించినట్టు గమనించిన హైదర్ వెంటనే పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో గణేష్ మరియు చిన్నా లపై ఫిరియాదు ఇచ్చాడని వాటి మొత్తం విలువ సుమారు 78000 వరకు ఉంటుందని తెలిపారు. కావున కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ గిరి తెలిపారు.



## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

- బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్



ఆర్థిక సహాయం అందిస్తున్న వెంకట్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24)ః నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సాలేటి సాయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న గ్రామ యువ నాయకుడు వెంకట్ స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల హన్మంత్, చిన్న బీజ్జరం రాములు, నారాయణ, ఇస్నాపోలి బీరయ్య, బీజ్జరం శ్రీనివాస్, బాలరాజ్, రవి, బీరయ్య, లాలు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని సన్మానిస్తున్న బిఎస్ ఆంజనేయులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమీక్ష సమావేశంలో కార్యకర్తల అభిప్రాయం మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగలయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల నాయకులు ఆనందం, విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 26న మేడ్చల్ ప్రభుత్వ ఐ.టి.ఐలో జాబ్ మేళా

- జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎం.రాధిక




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24)ః మేడ్చల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో అక్టోబర్ 26న, శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు జిల్లాలోని మేడ్చల్ సెషన్ కోర్ట్ ప్రక్కన మేడ్చల్ ప్రభుత్వ ఐ.టి.ఐలో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు ఆ శాఖ జిల్లా అధికారిణి ఎం.రాధిక తెలిపారు. ఈజాబ్ మేళాలో, స్టాఫింగ్ టైటాన్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో (మల్టీపుల్ జాబ్ రోల్స్) కంపెనీ పనులలో వివిధ రకాల సామర్థ్యం పై ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు ఎస్.ఎస్.సి, ఐ.టీ.ఐ., ఇంటర్,ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. వేతనం సామర్థ్యం పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల యువతి యువకులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌సిఎస్.జీవోవి. ఇన్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకొని ఇంటర్వ్యూ కు హాజర్ కావాల్సి ఉంటుంది. అదనపు సమాచారం కోసం పో.నం.9866465024, 7386809422 లను సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

## పెద్దేముల్ మండల మహిళా సమాఖ్య 16వ సర్వసభ్య సమావేశం



పెద్దేముల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 24): పెద్దేముల్ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో మండల మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సమాఖ్య 16 వ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ...... కోటి మంది మహిళలను కొటీశ్వరులను చేయడమే మహిళా సమాఖ్య లక్ష్యం అని అన్నారు. ఎటువంటి తాకట్టు పత్రాలు లేకుండా రుణాలను అందించడంలో సహాయక సంఘాల పాత్ర గొప్పదని, పొదుపు చేయడం లో మహిళల పాత్ర ఎక్కువగా ఉంటుందని, మహిళలు పొదుపు చేస్తే ఆ కుటుంబం మరియు సమాజం అభివృద్ధి చెందుతుందని, అన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, మళ్ళీ ఎక్కువ ఋణం పొంది, ఇంకా ఎక్కువగా మహిళా సంఘాలు అభివృద్ధి చెందాలని కోరారు. దాదాపు పదికోట్ల సంఘాలు తాము తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తున్నాయని తెలిపారు.మహిళలు అన్నీ రంగాలలో ముందుకు రావాలని ఇంకా ఎంతో ఉన్నతంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జర్నప్ప, ఏపీఎం బాలయ్య, మండల సమాఖ్య అధ్యేక్షురాలు పి. అందలమ్మా, ఉపాధ్యక్షురాలు ఏశోద, కార్య దర్శి వి. అక్షయ, సహాయ కార్యదర్శి పద్మమ్మ కోశాధికారి మంజుల, సీసీలు సత్యనారాయణ, నర్సమ్మ, వెంకటేష్, అనంతమ్మ, అకౌం టెంట్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు




మాజీ సీఎంతో ధారూర్ బీఆర్ఎస్ నాయకులు

ధారూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 24)ః టిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు గురువారం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ రాజుగుప్త,మండల యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్ నాయక్, ధారూర్ గ్రామ ప్రెసిడెంట్ యాత్ర గౌడ్, కుమ్మరిపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ కలిశారు.

## అంగరంగ వైభవంగా తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 24)ః
తిరుమలనాథ స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్ద ఉమ్మెంతల్ గ్రామంలో నిర్వహించిన తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు రైతులు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రైతులు ప్రజలు స్వామివారి ఆశీస్సులతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, వెంకట్ యాదవ్, చిన్నప్ప ,గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మహేందర్ రెడ్డిని కలిసిన యాలాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాములు



యాలాల మేజర్ న్యూస్: (అక్టోబర్ 24)ః మండలం నాయకులు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యాలాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు మాట్లాడుతూ...మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించాలని కోరగా అందుకు వెంటనే స్పందించిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల పిఏసిఎస్ వైస్ చేర్మెన్ వడ్డే రాములు,డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,రాఘవపూర్ శ్రీనివాస్ రెడ్డి హాజీపూర్ మాజీ సర్పంచ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 24) : వ్యాపారస్తులు వారి వ్యాపారంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉమ్మడి మహబూబ్‌నగర ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ రోజ్ మార్ట్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గురువారం పట్టణంలోని పాత జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన రెడ్ రోజ్ మార్ట్‌ను రెడ్ రోజ్ గ్రూప్స్ చైర్మన్ సయ్యద్ హమీదుద్దిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ నరేందర్, టీయూడబ్ల్యుజే రాష్ట్ర నాయకులు ఖాజాపాష హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్ రోజ్ గ్రూప్స్ చైర్మన్ మాట్లాడుతూ తక్కువ ధరకే నాణ్యమైన వస్తువులను వినియోగదారులకు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు అన్ని రకాల వస్తువులను సరసమైన ధరలకు అందించేందుకు ఇక్కడ మార్ట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మహ్మద్ అలీఖాన్ బాబర్, యువ నాయకులు ముబారక్ ఖాన్, మునావర్, ఆశియానా గ్రూప్స్ అధినేత యూసూఫ్ బామాస్, రెడ్ రోజ్ గ్రూప్ మేనేజింగ్ సీఈవో జీషానుద్దిన్, మహ్మద్ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సదర్ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకుందాం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 24) : వచ్చే నెల 10న షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించబోయే సదర్ పండగ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకుందామని యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని మల్లికార్జున మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సదర్ సమ్మేళన సన్నాహక కార్యక్రమ సమావేశం ఫరూఖ్‌నగర్ సింగిల్‌విండో చైర్మన్ బక్కన్న యాదవ్ అధ్యక్షతన కొనసాగింది. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు సదర్ పండగ ఏర్పాట్లు, నిర్వహణ వంటి అంశాలను చర్చించారు. గత పదేళ్లుగా పట్టణంలో సదర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది గతంలో కన్నా ఆడంబరంగా సదరు వేడుకలు నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన యాదవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు దంగు శ్రీనివాస్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్, నడికూడ యాదగిరి యాదవ్, జంగ నర్సింలు యాదవ్, తుమ్మల నర్సింహ్మ యాదవ్, మల్లేష్ యాదవ్, బాతుక దేవేందర్ యాదవ్,



సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘం సభ్యులు

మెండు కృష్ణ యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, నక్క బాల్‌రాజ్ యాదవ్, సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మన్నె నారాయణ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, పరంధాములు యాదవ్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలి

- రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి
- కందుకూరు మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీఎన్ఆర్



ముచ్చర్లలో సభ్యత్వం అందిస్తున్న నర్సింహారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్( అక్టోబర్ 24): కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గడపడపకు తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి తెలిపారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ముచ్చర్ల, ఉట్లపల్లి, సాయిరెడ్డి గూడ, దాసర్లపల్లి గ్రామాలలో సభ్యత్వం చేయించారు. సభ్యత్వ కార్డులను అందించిన అనంతరం కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ...పోలింగ్ బూత్ వారిగా అన్ని వర్గాల ప్రజలను సభ్యత్వం చేయించాలన్నారు. కేంద్రంలో ఎన్‌డీఏ పది సంవత్సరాలలో సుస్థిరమైన పాలన ద్వారా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హుడైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో బక్క మల్లేష్, దేరంగుల కృష్ణయ్య, నాగిరెడ్డి, శ్రీను, కిషన్, రాఘవేందర్, చెన్నయ్య, రామకృష్ణ, దర్గేష్, బాలరాజ్, రాజు, మహేష్, సురేష్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సాయిరెడ్డిగూడలో బీజేపీ సభ్యత్వం తీసుకుంటున్న కార్యకర్తలు

## పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించాలి

### కొందుర్గు పోలీసులకు ఏసిపి సూచనలు




పోలీస్‌స్టేషన్ పరిశీలిస్తున్న ఏసిపి రంగస్వామి

కొందుర్గు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24 ) : పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించాలని షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి అన్నారు. గురువారం కొందుర్గు పోలీస్‌స్టేషన్‌ను షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం పరిస్థితులపై పోలీసులు ఎప్పటికప్పుడు స్పందించాల్సిన తీరుపై సూచనలు చేశారు.ప్రజల బాగోగులు దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు పిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలతో దరఖాస్తులను స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వివరించారు. అదే విదంగా వచ్చే దీపావలి పండుగ సందర్భంగా ప్రజలకు కల్పించాల్సిన అవగాహనపై వివరించారు. ప్రజలందరు పోలీసులకు సహకరించి శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య, ఎస్ఐ జె కృష్ణయ్య, ఏఎస్ఐ చెత్రియ నాయక్, హెడ్ కానిస్టెబుల్ శ్రీనయ్య, పోలీస్ బృందం పాల్గోన్నారు.



పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న ఏసిపి

## వాలీబాల్ పోటీలలో పులిమామిడి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

- 68 ఎస్‌జీఎఫ్ అండర్–17లో విజేతగా నిలిచిన మహేశ్వరం జోన్
- విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు



విద్యార్థులను అభినందింస్తున్న ఉపాధ్యాయులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 24): 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడాపోటీలలో మహేశ్వరం జోన్ విజేతగా నిలిచారు. ఈ నెల 22న శంకర్‌పల్లి మండలం మోకిలలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో కందుకూరు మండలం పులిమామిడి పాఠశాల నుండి కొర్ర రాహుల్, పత్లావత్ తరుణ్, పాపగళ్ల కార్తీక్‌లు పాల్గొని విజేతగా నిలవడంలో ఉత్తమ ప్రతిభ కనభర్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పి.స్వామి విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు మరింత నైపుణ్యమైన శిక్షణ ద్వారా జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. వికారాబాద్ నిర్వహించే అండర్–17 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో విజేతగా నిలవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చయ్య గుప్త,శ్రీనివాసులు, స్టాన్లీ, జయంతి, శ్రీవిద్య, చెన్నయ్య, రాములు, రామారావు, ప్రసన్న,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు ఇచ్చేది ఇంకెప్పుడు..?

- ఎదురుచూస్తున్న లబ్దిదారులు



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) : ఏళ్ల తరబడి రేషన్ కార్డుల కోసం లబ్దిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. 2018 ఎన్నికల ముందు రేషన్ కార్డులను గత ప్రభుత్వం తర్వాత రేషన్ కార్డుల ఊసే ఎత్తలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న రేపు, మాపు అంటూ ఊరించడమే తప్ప, ఆచరణలోమలు చేయడం లేదని మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం ప్రకటించే పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి అని ఆదేశాలిస్తున్న వాటిని జారీ చేయడంలో మాత్రం ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు తప్పనిసరిగా అందించే ప్రక్రియను ప్రభుత్వం, అధికారులు అమలు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బాల్‌రెడ్డి సేవలు మరువలేనివి

- టిడిపి సీనియర్ నాయకులు చింతకింది చక్రపాణి



బాల్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) : నల్లనాగుల బాల్‌రెడ్డి టిడిపి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది చక్రపాణి అన్నారు. బాల్‌రెడ్డి 65 జయంతిని నోములలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ నల్లనాగుల బాల్‌రెడ్డి సొసైటీ బ్యాంక్ చైర్మెన్‌గా పనిచేసి రైతులకు ఎనలేని సేవలందించారు. మండలంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగళారం శంకర్, చిత్రం గాలయ్య, చింతకింది యాదగిరి, గ్రామస్థులు గంట హనుమంత్ తదితరులు ఉన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలి

● చెంగిచెర్లలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ● టెక్నిప్ ఎఫ్ఎంసి సంస్థ సహకారంతో నూతన భవనం ఏర్పాటు






మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 24): ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేయాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కోర్పోరేషన్ పరిధిలోని చెంగిచెర్లలో టెక్నిప్ ఎఫ్ఎంసి సంస్థ సహకారంతో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన సముదాయము ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ కోత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి, బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, సామల పవన్ రెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డిటెక్నిప్ ఎఫ్ఎంసీ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల వికాసం విద్యా వికాసం కోసం టెక్నిప్ సంస్థ ఆత్యాధునిక సౌకర్యాలతో తరగతి గదులు నిర్మించి ఎనలేని కృషి చేస్తుందని, అభినందిస్తూ దిన దిన అభివృద్ధి చెందుతున్న చెంగిచెర్ల పరిసర ప్రాంత విద్యార్థులకు పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందని పలువురు నేతలు వ్యాఖ్యానించారు అతిథులు ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బిఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పేద ప్రజలకు అండగా 'లయన్స్ క్లబ్'



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 24): ఆపద సమయంలో పేద ప్రజలకు లయన్స్ క్లబ్ అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్ముఖ్, లయన్స్ క్లబ్ జిల్లా సలహా కార్యదర్శి దాసప్పయాదవ్, పీఏసీఎస్ చైర్మన్, ఆర్యవైశ్య సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్గుప్త అన్నారు. జిల్లా కలెక్టర్, అంధత్వ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, లయన్స్క్లబ్ కందూరి రాంరెడ్డి కంటి ఆసుపత్రి, లయన్స్క్లబ్ ఆఫ్ కొడంగల్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో లయన్స్క్లబ్ అధ్యక్షుడు మురహరి వశిష్ట ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 60 మందికి ఆఫ్తాల్మిక్ వైద్యుడు హరినాథ్నెహ్రు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 22 మందికి కంటి శుక్లాల లోపాలు ఉన్నట్లు గుర్తించి మహబూబ్నగర్ కందూరి రాంరెడ్డి ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్ల విషయంలో అందరు ఎంతో జాగ్రత్తగా ఉండాలని, కంటి వెలుగు ఇంటికి వెలుగు అన్నారు. లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి వారు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్క్లబ్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ మునీర్, రాజేందర్, శ్రీనివాస్గౌడ్, రమేశ్, సరఫ్ శ్రీనివాస్, జయతీర్థచారి, దామోదర్రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తరలించిన లారీపై జరిమాన



Department of Mines and Geology
Government of Telangana

Mineral Penalty Payment Receipt

₹ 37393.0

Paid to

Department of Mines & Geology

Payment Date : 24-10-2024
Payment Status : Successful
Bank Reference No : 113516565871
PG Reference No : U340474
Vehicle No : TS34TB2421
Payee Name : zaheer
Excess Quantity : 40.23
Inspection Type : Illegal
Mineral Name : Laterite (Cement)

You are requested to avoid such unauthorized activity in future

eReceipt issued by:
RI1-VIK VIKARABAD

NIC NATIONAL INFORMATICS CENTRE

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (అక్టోబర్ 24): అనుమతులు ఓచోట డంపింగ్ మరో చోటుకు తరలిస్తున్న జరీనా మినరల్స్ ఎర్రమట్టి లారీపై మైనింగ్ ఏడి సత్యనారాయణ జరిమానా విధించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... తాండూరు డివిజన్ పెద్దేముల్ మండలం పాషాపూర్ గ్రామ శివారులలో జరీనా మినరల్స్కు చెందిన ఎర్రమట్టి లారీ టీఎస్ 34 టీబీ 2421ను తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో వెలిసిన ఐసిఎల్ కంపెనీకి తరలించవలసిన ఎర్రమట్టిని బంటారం మండలానికి తరలిస్తుండగా తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ బంటారం సమీపంలో లారీని తనిఖీ నిర్వహించారు. అయితే విశాఖకు తరలించవలసిన ఎర్రమట్టిని అదే వే బిల్లుతో గమనించిన సబ్ కలెక్టర్ ఏది మైనింగ్ అధికారులకు జరిమానా విధించాలని ఆదేశాలతో జారీ చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు జరీనా మినరల్స్ కు చెందిన లారీకి రూపాయలు 37 వేల 393 రూపాయలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. లీజు దారులు సరైన వే బిళ్ళతో ఎర్ర మట్టిని తరలించాలని సబ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటిసారి కావడంతో జరిమానాతో వదిలేస్తున్నట్టు పేర్కొన్నారు. మరలా ఇదే రకంగా కొనసాగితే లారీలను సీజ్ చేయడంతో పాటు అనుమతులను రద్దు చేస్తామని పేర్కొన్నారు.

## నిలిచిపోయిన రోడ్డు పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



రోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

తాండూరు రూరల్, మేజర్న్యూస్ (అక్టోబర్ 24): తాండూరు మండల పరిధిలోని జంగల్తి తాండ నుండి ఆడిచర్ల వరకు ఫారెస్ట్ భూమి ఉండడంతో ఆర్అండ్ బి రోడ్డు వెయ్యకుండా గత ఐదు సంవత్సరాల నుండి ఆగిపోయిన పనులను గురువారం తాండూర్ డివిజన్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జినుగుర్తి గేటు నుండి ఆడికి చర్ల వరకు 2016లో డబుల్ రోడ్డు నిర్మాణం కి నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. అయితే జెన్గుర్తి తాండ నుండి పెద్దముల్ మండలం ఆడిచర్ల గ్రామ సమీపం వరకు నాలుగు కిలోమీటర్ల ఫారెస్ట్ భూమి కావడంతో మధ్యలో రోడ్డు పని నిలిచిపోయిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఫారెస్ట్ రేంజ్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని పేర్కొన్నారు త్వరలో రోడ్డు పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు తాసిల్దార్ తారా సింగ్, ఫారెస్ట్ డివిజన్ అధికారి శ్రీదేవి, ఫారెస్ట్ అధికారి పీరియ నాయక్, ఆర్ అండ్ బి అధికారి లాలప్ప పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలకు ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక

● అభినందించిన ఉపాధ్యాయ బృందం



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24): వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సెయింట్ జూడ్స్ పాఠశాలలో నిర్వహించిన బాల బాలికల అండర్ 14, అండర్ 17 వాలీబాల్ క్రీడల్లో కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు అండర్ 14విభాగంలో నిత్య,అంకిత,బృహదీశ్వర్, అభిరామ్, అండర్ 17 విభాగంలో సంధ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ నర్సింహులు గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## కుల్కచర్ల కస్తూరి భా గాంధీ విద్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



వంటగదిని పరిశీలిస్తున్న ఎంఈఓ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24): విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కుల్కచర్ల మండల విద్యాశాఖాధికారి హబీబ్ అహ్మద్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి వంటగది, స్టోర్ రూం,తరగతి గదులను,రికార్డుల్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట పాత్రలను, పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి దేవి కిషన్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## జిల్లా స్థాయికి వాలీబాల్ పోటీల్లో సాల్వీడ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తూన ఉపాధ్యాయ బృందం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24): వికారాబాద్ జిల్లా కేంద్రంలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వికారాబాద్ ఆధ్వర్యంలో సెయింట్ జూడ్స్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన వాలీబాల్ అండర్ 14, అండర్ 17 విభాగంలో సాల్వీడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో వ్యాయామ ఉపాధ్యాయుడు కాటన్ పల్లి కేశవులు,జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం రామచందర్, ఉపాధ్యాయులు మన్నాన్, స్వయం ప్రకాష్, వెంకటేష్, ప్రసాద్, మాజీ సర్పంచ్ బాలయ్య, యువజన సంఘం సభ్యులు మహిపాల్, ప్రభాకర్ తదితరులు అభినందించారు.

# అన్నివర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పాలన గాడితప్పి ప్రజాసంక్షేమం కనుమరుగైంది
- ధరణితో భూసమస్యలు పెరిగి అన్నదాతలు రెవెన్యూ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు
- పదేండ్ల పాలనలో డబుల్‌బెడ్‌రూంలు, కొత్త రేషన్‌కార్డుల పేరిట ప్రజలను మభ్యపెట్టిన బిఆర్ఎస్
- ఆరు గ్యారేంటీలు, మెనిఫెస్టోలో పొందుపర్చిన హామిలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చితీరుతుంది
- అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ కృషి : నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24): తెలంగాణలోని అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మాడ్గుల మండలం నాగిల్ల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్‌నేత బొజ్జ నరేందర్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావ అనంతరం రెండు దఫాలుగా అధికారం చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజాసంక్షేమం కనుమరుగై పాలన గాడితప్పిందని ఆయన ఆరోపించారు. గురువారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌తో రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యలు పెరిగిపోయి యేండ్ల కాలంగా రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టు తిరుగాల్సిన పరిస్థితి దాపురించిందని, పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వపాలనలో లక్ష రూపాయల రుణమాఫీ హామి అమలులో ఘోరంగా విఫలమైందని, విడతలవారీ రుణమాఫీతో రైతుల పట్టాదారు పాసుబుక్కులు బ్యాంకుల్లోనే మిగిలిపోయాయన్నారు.అంతేగాకుండ ఇండ్లులేని పేదలకు ఇస్తామన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ఊసేలేకపోగా అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు జారీచేయకుండ ప్రజలను మభ్యపెట్టిన ట్లు విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాపాలన సాగుతున్నదని, గత ప్రభుత్వ అసమర్థ విధానాలతో అప్పుల కుప్పగా మారిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం చక్కదిద్దుకుంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల హామిలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన హామిలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నట్లు నరేందర్‌రెడ్డి వివరించారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు వంటి హామిలను సమర్థవంతంగా అమలుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను ఆదుకునేందుకు ఏకకాలంలో 2లక్షల రూపాయల లోపు పంట రుణాలను పకడ్బందీగా మాఫీచేసి రైతుపక్షపాత ప్రభుత్వంగా నిరూపించుకున్నట్లు నరేందర్‌రెడ్డి కొనియాడారు.

రాష్ట్రంలోని చెరువుకుంటల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటుచేసి అక్రమ నిర్మాణాలను నిక్కచ్చిగా తొలగిస్తూ భావితరాల మనుగడకు పాటుపడుతుంటే జీర్ణించుకోలేని కొందరు విపక్ష పార్టీల నేతలు కుటిల రాజకీయాలు చేస్తున్నట్లు మండిపడ్డారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సహకారం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో రాబోవు రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గం ప్రధానంగా వెనుకబడ్డ ప్రాంతమైన మాడ్గులకు మహర్దశ చేకూరనుందని, ఇప్పటికే కోట్ల రూపాయల నిధులతో మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో రహదారులు, అండర్‌డ్రైనేజీలు, సిసిరోడ్ల వంటి నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నట్లు నరేందర్‌రెడ్డి వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరు సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఉపాధిహామి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- బ్రాహ్మణపల్లిలో ఈజిఎస్ ద్వారా 2025-26 సంవత్సర వార్షిక బడ్జెట్ ప్రణాళికలో చేపట్టే పనుల గుర్తింపుకు గ్రామసభలో ఈ.సి తిరుపతిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24):మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా 2025-26 సంవత్సర వార్షిక బడ్జెట్ ప్రణాళిక ద్వారా చేపట్టే పనులను గుర్తించేందుకు గ్రామసభ నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, ఉపాధిహామి ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పల్లా తిరుపతిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతి పరిధిలో పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి కలిగిన రైతులు దరకాస్తు చేసుకోవాలని, అదేవిధంగా ఉపాధిహామి పథకం ద్వారా ఊటకుంటలు, ఫారంఫండ్స్, అప్రోచ్‌రోడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాలు అదే విధంగా వరదమళ్లింపు కాల్వలు, వాలుకట్టల నిర్మాణాలు చేపట్టేందుకు గ్రామసభలో గుర్తించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య , ఈ.సి తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకాన్ని రైతులు, కూలీలు సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి టెక్నికల్ అసిస్టెంట్ దానయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ జగన్, గ్రామస్థులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధిహామి ఈ.సి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్


## తమ పొలాల్లోకి వెళ్లకుండా

# అడ్డుగా గోడ

### చర్యలు తీసుకోవాలని మామిడిపల్లి కావలి రైతుల ఆందోళన

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):తమ పొలాల్లోకి వెళ్లకుండా అడ్డుగా గోడ కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని మామిడిపల్లి గ్రామనికి చెందిన కావాలి రైతులు ఆందోళనకు దిగారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామ పరిధి 99/1 సర్వే నెంబర్ లో గల భూమిలో గ్రామానికి చెందిన గొండ్యాల, కోట్ల వంశస్థులు సుమారు 50 మంది కావాలి రైతులు 2007 నుంచి సాగు చేసుకుంటున్నారు. అయితే తమ భూమికి ఆనుకొని ఉన్న పక్క భూ యజమాని ఈనెల 2న తమ భూమిలోని షెడ్లను అక్రమంగా తొలగించి ఆక్రమించే ప్రయత్నం చేయగా అదే రోజు గ్రామ కావలి రైతులు అడ్డుకొని ఆందోళన కొనసాగించారు. అప్పటికి సద్దుమణిగిన భూ వివాదం, తాజాగా బుధవారం రాత్రి ఆ భూ యజమాని, రైతులు తమ పొలాల్లోకి వెళ్లకుండా అడ్డుగా గోడ నిర్మించడంతో గురువారం ఉదయం రైతులు అక్కడికి చేరుకొని ఆందోళన చేపట్టి, బాలాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తమ పక్కన ఉన్న భూ యజమాని రికార్డుల ప్రకారం భూ సర్వే చేయించుకోవాలి కానీ, తమ భూములను కబ్జా చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు తమ భూమి పట్ల జోక్యం చేసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# కమ్యూనిటి హాల్‌కి భూమి పూజ



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 24)ః మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ లోని వైఎస్ఆర్ సెక్రటేరియట్ హిల్ కాలనీలో కమ్యూనిటిహాల్‌కి భూమిపూజ నిర్వహించగా ముఖ్యఅతిథిగా 7వ వార్డు కౌన్సిలర్ బి. పద్మారావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధుల నుండి 50లక్షల రూపాయలు విడుదల అయ్యాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిధులతో హాల్‌లో అదనపు అంతస్తులు నిర్మించ డానికి వీలవుతుంది అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రసిడెంట్ నాగరాజు, జనరల్ సెక్రటరీ దేవరాజు, సినియర్ సెక్రటరీ ఉద్యోగి, ఆలయ కమిటి చైర్మన్ సుబ్బారావు, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాదర్గుల్ గ్రామస్తులకు వివిధ పార్టీ నాయకులకు ధన్యవాదాలు


- బడంగ్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, తోట శ్రీధర్ రెడ్డి తెలిపారు




గ్రామస్తులు, వాహనదారులు సహకరించినందుకు స్థానిక కార్పొరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు.

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 24): గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు మీద కొత్తగా ఐమాక్స్ పోల్స్ ఏర్పాటు చేశారు. మహేశ్వరం నియోజక వర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ బస్ స్టాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు మీద కొత్తగా ఐమాక్స్ పోల్స్ బిగించి కొత్త లైట్లు వేయించడం జరిగింది. అలాగే గ్రామాభివృద్ధి కొరకు బస్టాండ్‌లో సీసీ రోడ్డు వేసేటప్పుడు వాహనదారులు తమకు సహకరించినందు కు నాదర్గుల్ గ్రామస్తులకు వివిధ పార్టీల నాయకులకు కాలనీవాసులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన తోట శ్రీధర్ రెడ్డిలు తెలిపారు.

# లెనిన్ నగర్ డబల్ బెడ్ రూమ్స్‌లో... త్రాగునీరు సమస్య గురించి కేఎల్ఆర్‌కు వినతి



త్రాగునీరు సమస్యను కేఎల్ఆర్ కు తెలిపిన సామిడి గోపాల్ రెడ్డి.

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 24): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ డబల్ బెదురూమ్‌లో త్రాగునీరు సమస్యను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచన్న గారి లక్ష్మ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి. ఇక్కడున్న తీవ్రతను తెలుసుకొని స్పందించిన కేఎల్ఆర్ వాటర్ వర్క్స్ ఆఫీసర్ లతో మాట్లాడి త్వరలో పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రవీందర్ రెడ్డి, స్వామినాయక్, రవీందర్ డబల్ రూమ్స్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# గీతాకార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేయాలి

### – గౌడ సంఘం సీనియర్ నేత గౌని లాలయ్యగౌడ్



ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న గౌడసంఘం నాయకులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24):కల్వకుర్తి నియోజకవర్గంలోని మిగతా మండలాలకంటే మాడ్గుల మండలంలోనే కల్లుగీతపై ఆధారపడి కుటుంబాల ను పోశంచుకుంటున్న గీతాకార్మికులు అధికంగా వున్నట్లు గౌడ సంఘం సీనియర్ నేత గౌని లాలయ్యగౌడ్ అన్నారు. కల్లుగీతకు వెళ్ళి ప్రమాదాలకు గురికాకుండ అర్హులైన గీతాకార్మికులందరికి రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య కిట్లు పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు గురువారం కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి, కల్వకుర్తి, వెల్దండ, మాడ్గుల మండలాలకు చెందిన గౌడసంఘం నాయకులతో ఆమనగల్లు ఎక్సైజ్ ఎస్.ఐని కలిసి వినతిపత్రం అందజేసినట్లు లాలయ్యగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల 1500 మంది గీతాకార్మికులకు వృత్తి లైసెన్స్‌లు జారీచేయడం జరిగిందని, ఇంకను మిగిలివున్నవారికి ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో అర్హతా పరీక్ష నిర్వహించి కొత్త లైసెన్స్‌లు జారీచేయాలని అధికారులకు విన్నపించినట్లు తెలిపారు.

# ఎమ్మార్వో గారూ... భూములు మాకు ఇప్పించండి

- గొల్లపల్లి వడ్డెర రాజుల సంఘం బాధితులు
- ఇంటి నెంబర్లు మార్చి మార్చి అక్రమంగా అమ్మకాలు
- వడ్డెర రాజుల ప్రభుత్వం ఇప్పించిన భూములు ఆక్రమించుకున్నాడు
- వడ్డెర విజన్ రాష్ట్ర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బీజేపీ నాయకులు డిఎల్ స్వామి





శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని వార్డు నెంబర్ 9 చిన్న గొల్లపల్లి గ్రామస్తులు మా గ్రామం నందు దాదాపు 50 సంవత్సరాలు నుండి వడ్డీ రాజులు నివసిస్తున్నారు అయితే వీరి దుర్భర పరిస్థితిని చూసి 1987లో అప్పటి ప్రభుత్వం రియాబిటేషన్ కింద గొల్లపల్లి సర్వేనెంబర్ 219/1,220/1 మరియు 221 లో మొత్తం 18 ఎకరాల 23 గుంటల బుజ్జిగాని కంచెను పట్టాదారైన మహమ్మద్ అబ్దుల్ రషీద్ తండ్రి మహమ్మద్ అబ్దుల్ ఖదీర్ నుండి గవర్నర్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షెడ్యూల్ కాస్ట్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ రంగారెడ్డి డిస్ట్రిక్ అండర్ టిసి నెంబర్ 46 పేర కొనుగోలు చేసి వారికి ఇవ్వడం జరిగింది. అందుగాను పట్టదారుకు ప్రభుత్వం అక్షరాల 1,85,750/- 1.చెక్ నెంబర్.9222995 50, 1,10,000/- రూపాయలు 2.చెక్ నెంబర్.922299 30,000/- 35 25-03-1987 చెక్ నెంబర్. 922300 తేది 03-07-1987 ద్వారా 50,000/-ల రూపాయలు చెల్లించి ఓకోబాండెడ్ లేబర్ కుటుంబానికి 34 గుంటల చొప్పున ఇవ్వడం జరిగింది. అయితే వీరు 1986 నుంచి 2006 వరకు వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడిపారు. శంషాబాద్ ఎయిర్పోర్టు రావడంతో భూముల ధరలు ఒక్కసారిగా ఆకాశం అంటడంతో రియల్ బోకర్ల కన్ను ఈ భూముల పై పడింది దీంతో బ్రోకర్లు రంగ ప్రవేశం చేసి లేనిపోని మాటలు చెప్పడంతో పాటు ఈ యొక్క భూములను ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది అంటూ ప్రచారం చేశారు. మాకు తెలిసిన వ్యక్తులు రాజకీయంగా ఆర్థికంగా బలంగా ఉన్నారని వారు కమ్మినట్లయితే మీకు డబ్బులు ఇస్తారని లేనియెడల ప్రభుత్వం లాగేసుకుంటే మీకు ఒక్క రూపాయి రాదంటూ నమ్మబలికారు. దీంతో వారు ఎకరాకు లక్ష, రెండు లక్షలకు తమ భూములను మధ్యవర్తుల ద్వారా ఏం. భాస్కరరావు, కే. విజయ్ కుమార్ కు దస్తావేజు నెంబర్ 12954/2005 తేది. 30-11-2005 రోజున అమ్మినారు. అయితే ఈ భూమి ప్రభుత్వం పేదలకు రిహాబిటిషన్ కింద ఇవ్వడం వల్ల అమలు కాలేదు దీంతో వారు ఆ భూమిని తిరిగి ఇచ్చేశారు. దీంతో ప్రభుత్వం 2013లో ఆ భూమిని స్వాధీనం చేసుకుని ఖరీజు ఖాతా కింద బదిలీ చేసి లావాణి పట్టాగా నమోదు చేశారు. అయితే స్థానికంగా ఉన్న కొందరు రాజకీయ నాయకులు పట్టా పాసుపుస్తకాలు ఇప్పిస్తామంటూ ఎన్నికల సమయంలో ఇచ్చి వారిని తమ చుట్టూ తింపుకున్నారు. కానీ వారికి ఇప్పటి వరకు ఇప్పించలేదు దీంతో మరికొందరు రంగ ప్రవేశం చేసి మున్సిపాలిటీలో అక్రమంగా ఇంటి నెంబర్లను కేటాయించి ఇంటి నెంబర్ ద్వారా మళ్ళీ అమ్మకాలకు రియల్ వ్యాపారాలు తెరతీశారు. కాస్తు లో ఉన్నవారి పైన ఇంటి నెంబర్ ఇచ్చి అమ్మకానికి తెర లేపారు. అసలు సర్వే నెంబర్ ఉన్న భూమిలో ఇంటి నెంబర్ ఇవ్వకూడదు కానీ అక్రమార్కులు శంషాబాద్ మున్సిపాలిటీ నుండి దాసర్ల పరశురం తండ్రి లేట్ దాసర్ల జంగయ్య పేరుమీద 2024 లో 1000 గజాల విస్తీర్ణం 3-294/%ూ%/1, పిటిషన్ నెంబర్ .1199100642 వెన్నెల భర్త పి ఉజ్వల్ వర్మ పేరు మీద రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 2278/2024 ద్వారా అమ్మడం జరిగింది. అదేవిధంగా దాసర్ల అంజమ్మ దాసర్ల యాదయ్య పేరుమీద శంషాబాద్ మున్సిపాలిటీ నుండి ఇంటి నెంబర్ 3- 392/%ూ%/1, పిటిఐఎన్ 1199100644 - 5 - 2 తీసుకున్నారు ఆ తర్వాత ఈ యొక్క ప్లాట్ ను ఇతరులకు డాక్యుమెంట్ నెంబర్ 1374/2024 ద్వారా అమ్మడం జరిగింది. ఖర్చుకి ఇవ్వడం 1000 గజాలు చొప్పున అమ్మి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా ఒకరి తర్వాత ఒకరు ఇంటి నెంబర్ ఇప్పిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక రెవెన్యూ అధికారులు స్పందించి తిరిగి రియాబిటిషన్ కింద ఇచ్చిన భూములను బాధితులకు ఇప్పించవలసిన బాధ్యత అధికారులపై ఉన్నది అక్రమాలు పాల్పడి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన ఇంటి నెంబర్లు ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ పైన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిఎల్ స్వామి తెలంగాణ వడ్డెర విజన్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంషాబాద్ బీజేపీ నాయకులు ఎమ్మార్వో రవీందర్ దత్‌ని కలిసి మా భూములు మాకు న్యాయ ప్రకారం ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు.



# డివిజనల్ కార్యాలయాల మంజూరుకై ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కెవిఆర్ సేవాదళం అధ్యక్షులు బాబా

ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 24):శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారిపై రాష్ట్ర రాజధానికి చేరువలో నాలుగు మండలాల ప్రధాన కూడలిగా ఉన్న ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ డివిజనల్ కార్యాలయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కెవిఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా తెలిపారు.స్థానికంగా ఆర్డీఓ కార్యాలయం అందుబాటులో లేక రెవెన్యూ సమస్యల కొరకు ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల ప్రజలు కందుకూరు రాజస్వమండలాధికారి కార్యాలయాలనికి వెళ్తుండగా మాడ్గుల మండల ప్రజలు ఇబ్రహీంపట్నంకు వెళ్తున్నారని తెలిపారు. అదేవిధంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సేవలకు ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల ప్రజలు మహేశ్వరంకు, మాడ్గుల మండల ప్రజలు ఇబ్రహీంపట్నంకు వెళ్తున్నార ని, ఏసిపి కార్యాలయ నిమిత్తం ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల ప్రజలు షాద్‌నగర్‌కు, మాడ్గుల మండల ప్రజలు ఇబ్రహీంపట్నంకు వెళ్తున్నట్లు మెకానిక్ బాబా తెలిపారు. అంతేగాకుండ సబ్ ట్రెజరరీ కార్యాలయ సేవలకు ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల ప్రజలు, ఉద్యోగులు కల్వకుర్తికి వెళ్తుండగా మాడ్గుల మండల ప్రజలు ఇబ్రహీంపట్నంకు వెళ్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు ఆమనగల్లు మండల కేంద్రంకు ఆయా డివిజనల్ కార్యాలయాలను ప్రభుత్వం ద్వారా మంజూరుచేయించి స్థానిక మండల పరిషత్ ఆవరణలోని ఖాళీ స్థలంలో భవనాలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు బాబా వివరి ంచారు. వినతిపత్రం అందజేత సమయంలో తనతో పాటు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కెవిఆర్ సేవాదళం సభ్యులు ఉన్నట్లు బాబా తెలిపారు.

## సూర్య కథనానికి స్పందించిన అధికారులు

శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) : నిన్న సూర్య పుత్రిక రంగారెడ్డి జిల్లా ఎడిషన్ లో ప్రచురించిన కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను అనే కథనానికి స్పందించి నేడు పోలీసు యంత్రాంగం రెవెన్యూ యంత్రాంగం స్పందించి ఘటనా స్థలానికి శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని 626/1 626/2 సర్వే నెంబర్లలో ఉన్న భూమిని సందర్శించి పరిశీలించి కబ్జాకు బాధ్యులైన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి ఆ భూమిలో ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేశారు.,,,, అనుమతి లేకుండా ఎవరైనా పనులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



రాజేంద్రనగర్‌లో పారిశుధ్య పనులపై

# శానిటేషన్ ఏసి సమీక్షా



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )పారిశుధ్య సిబ్బంది రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ ఏసి రఘు ప్రసాద్ సూచించారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఏసీ రఘు ప్రసాద్ సందర్శించారు. అనంతరం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి డిసి రవికుమార్‌తో కలిసి పారిశుధ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా శానిటేషన్ ఏసి రఘు ప్రసాద్ మాట్లాడుతూ నవంబర్ మొదటివారం నుండి పారిశుధ్య పనులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది డోర్ టు డోర్ 100% చెత్తను సేకరించాలన్నారు. రోడ్లమీద వ్యర్థాలు, చెత్త తొలగింపు పై సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి స్వచ్ఛ రాజేంద్రనగర్ కు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఎస్ ఎ టీ ఆటోల ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ, గ్రీన్ వేస్ట్ క్లియరెన్స్ పై రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, చెత్త సేకరణ పై సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఫుట్‌పత్‌పై వాణిజ్య సముదయాలను

## తొలగించిన జిఎచ్ఎంసి అధికారులు



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దెవపల్లి డివిజన్ మధుబాన్ కాలనీలో ఫుట్ పత్‌పై ఉన్న వాణిజ్య సముదయాలను రాజేంద్ర నగర్ డిప్యూటీ కమీషనర్ రవి కుమార్ ఆదేశాలతో పోలీస్ బందోబస్త్ తో కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇక పై ఫుట్ పత్ పైన ఎలాంటి వాణిజ్య సముదయాలను నిర్మించిన కేసులు నమోదు చేస్తాం అని అన్నారు.

# సభ్యత్వ నమోదును పెద్ద ఎత్తున చేపట్టాలి

- ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణాగౌడ్



చేవెళ్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) బీజేపీ సభ్యత్వ నమోదును పెద్ద ఎత్తున చేపట్టాలని బీజేపీ చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణాగౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల మల్కాపూర్ గ్రామంలో మండల ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. సభ్యత్వ నమోదులో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు శర్వాలింగం,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి నాయకులు పెద్దోళ్ల కృష్ణ , మాణిక్యం వెంకటేష్, మాల్కాపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, మల్లేష్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

# పోడు గోడుకు వీడ్కోలు

## పలకడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ● సాగు చేసు కుంటున్నా పోడు భూములకై హక్కు పత్రాలు ఇస్తాం
● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ప్రతీక్ జైన్

చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24): పోడు భూములకై హక్కు పత్రాలు కల్పించడం కొరకు చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో గురువారం రోజు కలెక్టర్ ప్రతీక్ జైన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...అటవీ నివాసితుల చట్టం 2006లో పార్లమెంటు ద్వారా చేయబడి 2007 డిసెంబర్ 31 నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చి, దీని ద్వారా తరతరాల నుంచి అడవి పై ఆధారపడి జీవనాధారం పొందుతున్న గిరిజన తెగలకు హక్కులు కల్పించడాని కై, ఈ చట్టం ప్రకారం 2005 డిసెంబర్ నాటికి అటవీ భూమిలో నివాసం ఉండి సాగు చేస్తూ ఆ భూమిపై జీవనాధారం సాగించే గిరిజనులకు మాత్రమే పోడు భూములకై హక్కు పత్రాలు ఇస్తామని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సాగులో లేకుండా చెట్లను నరకడం గానీ భూమిని ఆక్రమించడం గాని అలాంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అలాంటి వాటిని ఉపేక్షించబోమని అన్నారు. మందిపాల్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న 208 సర్వేనెంబర్ లో గల అసైన్మెంట్ భూమి 143 ఎకరాలు మాత్రమే ఉంది అని, అట్టి భూమిని ఇవ్వడానికి సాగులో ఉంటే సర్వే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

చేసి అర్హులైన రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పోడు భూములకై హక్కు పత్రాలు గిరిజనులకు మాత్రమే ఇస్తామని,ఎస్సీ, బీసీల కు ఇవ్వరని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పోడు వ్యవసాయం చేస్తూ ఇప్పటివరకు పట్టాలు పొందని గిరిజనులకు హక్కు పత్రాలు కల్పించి పోడుగోడుకై వీడ్కోలు పలకడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. పోడు భూముల పట్టాలు సాగులో ఉండే అర్హులైన రైతులకు మాత్రమే దక్కేలా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని పోడు భూములపై అసైన్మెంట్ భూములపై హక్కు పత్రాలు సమర్పించిన తర్వాత బ్యాంకర్లతో, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఈ భూములపై రైతు భరోసా, రైతు బీమా,వ్యవసాయానికై ఋణ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటా మని అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ లింగ్య నాయక్, ఫారెస్ట్ అధికారులు డిఎఫ్ఓ ప్రతిమా,సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్,సాయికుమార్, తహసీల్దార్ ప్రభూలు, మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుపుల వెంకట్, చాకల్ పల్లి శేఖర్, మందిపాల్ కోకటం శివశంకర్, సలీం, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఊర్ల రోడ్డు నుంచి బస్సుల దారి వద్దు

● గ్రామ రోడ్డు ప్రతినిత్యం రద్దీ ● బస్సుల రాకపోకలతో గ్రామస్థులు, వ్యాపారులకు ఇబ్బందులు
● బస్‌స్టేషన్ ముందు నుంచి బయటకు వెళ్లేలా దారి ఇవ్వాలి



ఊర్ల రోడ్డు మార్గంలో బస్సులు వెళ్లేందుకు పనులు చేస్తున్న దృశ్యం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24) :చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న బస్ స్టేషన్ బస్సులు బయటకు పోవడానికి చేవెళ్ల గ్రామ ఊర్ల రోడ్డు నుంచి కాకుండా హైదరాబాద్-బీజాపూర్ రహదారి నుంచి ఇవ్వాలని చేవెళ్ల గ్రామస్థులు, దుకాణదారులు కోరుతున్నారు. చేవెళ్ల గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి నిత్యం ప్రజలతో, వాహనాలతో ఎప్పుడు రద్దీగా ఉంటుంది. గ్రామంలోకి వెళ్లే దారిలో తెలంగాణ ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే ఇదే రోడ్డులో వెళ్లాల్సి ఉంటుంది. వీటితో పాటు రెండు సినిమా థియేటర్లు కూడా ఈ రహదారి పక్కనే ఉన్నాయి. ప్రతి గురువారం ఈదారిలో సంత జరుగుతుంది. చేవెళ్ల నియోజకవర్గంలో ఐదు మండలాల నుంచి రైతులు, వ్యాపారులు, చిన్న చిన్న దుకాణదారులు సంతలో వ్యాపారం చేసుకుంటారు. సంత రోజు 15వేల నుంచి 20వేల మందితో ఊర్ల రోడ్డు రద్దీగా ఉంటుంది. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలలో ప్రైవేట్ పాఠశాలలు బస్సులు దాదాపు 20నుంచి 30గ్రామంలోకి వెళ్లి వస్తుంటాయి. వాహనాల రాకపోకలతో రోడ్డంతా రద్దీగా ఉంటుంది. ఇప్పటికే ట్రాఫిక్ ఇబ్బందులతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కొత్తగా నిర్మిస్తున్న బస్‌స్టేసన్ నుంచి బయటకు వెళ్లే బస్సులను ఈదారికే లింకు చేస్తున్నారు. వాయపారులు,



సంత రోజు వాహనాలతో రద్దీగా రోడ్డు

గ్రామస్థులు చెప్పిన వినకుండా ఆర్టీసీ అధికారులు రోడ్డు పనులు మొదలుపెట్ట డంతో అంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్సు మార్గాన్ని ఈ రహదారి గుండా మళ్లించడం వల్ల రద్దీ మరింత పెరగడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కొత్త బస్‌స్టేషన్ నిర్మాణ సమయంలో గ్రామానికి వెళ్లే రోడ్డుగుండా బస్సులు వెలుపలికి వచ్చేలా మార్గం చేస్తామని చెప్పగా అప్పట్లోనే అందరి నుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో డిజైన్ మార్చి...గతంలో ఉన్న మాదిరిగానే బస్సుల రాకపోకలు సాగిస్తామని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. తీరా ఇప్పుడు యథావిధిగా పనులు కొనసాగిస్తుండడం పట్ల అంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్సుల రాకపోకలకు మరో మార్గాన్ని ఏర్పాటు చేయాలి తప్ప చేవెళ్ల గ్రామానికి ఉన్న ప్రధాన రహదారికి లింకు చేయొద్దని అంతా కోరుతున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చొరవ తీసుకుని బస్‌స్టేషన్ ముందు నుంచి బస్సులు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, వ్యాపారులు వేడుకుంటున్నారు.



రోడ్డుమార్గంలో ప్రజలు ఇబ్బందులు

## బ్రిడ్జ్ పనులు త్వరగా పూర్తి చేయండి

### కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేత



కేంద్రమంత్రికి వినతిపత్రం అందిస్తున్న శ్రీవర్ధన్ రెడ్డి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 24) : పట్టణంలోని చటాన్ పల్లి బ్రిడ్జ్ పనులు ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరిత గతిన పనులను పూర్తిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలసి బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వినతి పత్రం అందించారు. గురువారం కేంద్ర మంత్రిని కలసిన ఆయన షాద్‌నగర్ పట్టణ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల కు వెళ్లే ప్రయాణికులకు చటాన్‌పల్లి ఫ్లైఓవర్ నిర్మాణం ఆలస్యం కావడంతో ప్రతి నిత్యం సమస్య తీవ్రంగా మారుతుందన్నారు. పట్టణంలో నుండి ఎన్‌హెచ్ 44 బైపాస్‌కు వెళ్లేందుకు అదనంగా మరో ఫ్లైఓవర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రైల్వే జీఎంకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రిడ్జి పనులకు అనుమతిస్తే వెంటనే నూతన ఫ్లై ఓవర్‌ను కూడా ప్రారంభిస్తామని మంత్రి చెప్పినట్లు ఆయన తెలిపారు.


## రోడ్ల అభివృద్ధి గురించి మంత్రికి విజ్ఞప్తి చేసిన మేయర్



రోడ్ల అభివృద్ధి గురించి మంత్రికి విజ్ఞప్తి.

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 24): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అల్మాస్గూడ నుండి గుర్రం గూడ గ్రామానికి వెళ్లే రోడ్డు యొక్క విస్తరణ సుమారు 5 కోట్ల రూపాయలతో మంజూరు చేయాలని కోరుతూ గురువారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ



రికార్డులను తనిఖీ చేస్తున్న డిఎస్పి

పెద్దేముల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):
పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ను తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిరియాదు దారులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని, అదేవిదంగా సాదారణ కేసులను సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని, నేరాలను అరికట్టెందుకు గ్రామాలలో సీసీ కెమెరా లను ఏర్పాటు చేయాలని ఎస్ఐ గిరికి సూచించారు.

# కబ్జా దారులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు పల్కుతుందా...?

● రాజేంద్రనగర్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ● శంషాబాద్ సర్వేనెం 626/1, 626/2లో ప్రభుత్వ భూమి కబ్జా ● అతి పురాతన సంగమేశ్వర దేవాలయం కూల్చివేత ● అక్రమార్కులకు వత్తాసు పలకడంలో కాంగ్రెస్ బీఆర్ఎస్‌లు దొందు దొందే



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) : శంషాబాద్ మున్సిపాలిటి పరిధిలోని రాళ్ళు గుడ గ్రామం వద్ద సాయి బాలాజీ కాలనీ పక్కన. అవుటర్ రింగురోడ్డు కు అనుకుని హెఎండీఏ ప్రభుత్వ భూమి సర్వేనెం 626 356 వరాలు ఉంది. దీని పక్కనే 601, 602, 603 లో నగరానికి చెందిన రియల్ రియల్ ఎస్టేట్ వ్యాపారి కేశవ నాయుడు దాదాపు 20 సంవత్సరాల క్రితం రాళ్ళగూడ గ్రామ స్థల నుండి 30 ఎకరాలు భూమి రాజుగోలు చేశాడు. ఈ మామికి ప్రక్కనే ప్రభుత్వ భూమి ఉండడంతో తన భూమితో పాటు ప్రభుత్వ భూమిని కలిపేసుకొని అమ్ముకునే యత్నం చేసున్నాడు. అందులో బాగంగానే ప్రభుత్వ భూమిలో ఉన్న అతి పురాతన సంగమేశ్వర దేవాలయన్ని అతి దారుణంగా కూల్చి వేయడంతో పాటు ఆనవాలు లేకుండ చేరారు, హిందువుల మనో భావాలకు దెబ్బతియడం జరిగినది. ఇదే విషయంపై శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ కి 17/03/2022 రోజు పిర్యాదు చేసినా... ఇప్పటి వరుకు కేసు నమోదు చేయడంలేదు ఇప్పటికైనా పోలీసువారికి కూడ ఫిర్యాదు చేయడము జరిగినది దేవాలయము కూల్చిన వారిపై ప్రభుత్వ భూమిని కబ్జా (ఆక్రమించి) చేసిన వారి పైన పిర్యాదు హిందు దేవాలయం చట్టప్రకారం.. రెవెన్యూ చట్ట ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున రాజేంద్రనగర్ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొనమ కొనమొల్ల దేవేందర్ ల్ల ఆధ్వర్యంలో ఎమ్మార్వో రవీందర్ దత్ కు వినత్పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ... అక్రమార్కులకు వత్తాసు పలకడంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హై డ్రా పేరుతో మూసి పేరుతో అక్రమంగా డబ్బులు దోచుకుని ఢిల్లీకి మూటలు పంపిస్తున్నాడని అన్నారు. ఇక్కడ స్థానికంగా కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ భూములు కాజేసే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారని అన్నారు. నేడు రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీలోని 626/1/2 సర్వే నెంబర్లలో 19 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటే నేడు ప్రైవేటు వ్యక్తులు లేదా ఆక్రమిస్తూ వచ్చి... ఎమ్మెల్యే అనుచరులు వచ్చి ఆరెకరాల భూమిని ఆక్ర మిస్తూ ఉంటే సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రజలకు ఉపయో గపడే కోట్ల రూపాయల విలువ చేసి భూమిని కాపాడమని అంటే నేడు ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు కాంగ్రెస్ నాయకులకు కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ మొద్దు నిద్రపోతున్నారని తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ఈ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా నేడు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోని కలిసి వినతి పత్రం సమర్పిస్తున్నాం ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు., తక్షణమే ఆ భూములో ప్రభుత్వ స్థలమని బోర్డులు ఏర్పాటు చేసి అక్కడ ఉన్న కంటైనర్లు గాని బుల్డోజర్లు గాని వెంటనే తొలగించాలని ఎమ్మార్వో కి డిమాండ్ చేశారు లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ తరపున భారీ ఎత్తున కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ భూములు రక్షణకై ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# విద్యాకమీషన్ సభ్యులు చారగొండ వెంకటేష్‌కు ఘన సత్కారం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24): తెలంగాణరాష్ట్ర విద్యాకమీషన్ సభ్యులుగా నియమితులైన డాక్టర్ చారగొండ వెంకటేష్‌ను గురువారం ఆమనగల్లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేష్, నాయ కులు కలిసి సత్కరించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని ఆయన స్వగృ హంలో చారగొండ వెంకటేష్‌ను శాలువాలతో సత్కరించి పుష్పగు చ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. సత్కరించినవారిలో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు సురేష్, కిరణ్ తదితరులున్నట్లు చెప్పారు.

# అక్రమ డిప్యూటేశన్లు రద్దు చేయాలి - విద్యార్థుల ధర్నా




చౌదరిగూడ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) :
మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల నుంచి అక్రమంగా డిప్యూటేష న్ పై వెళ్లిన ఉపాధ్యాయులను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేస్తూ ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యా యురాలు శైలజ వనస్థలిపురం, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మహేశ్వరం బదిలీపై వెళ్లారని తెలిపారు. వెంటనే వారిని తిరిగి రప్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇన్చార్జి ఆకాష్ నాయక్, ఉపాధ్యక్షుడు రమేష్, నరేందర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

● ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ డిమాండ్




శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) : రెండవ ఏఎన్ఎంలను పర్మనెంట్ చెయ్యాలి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి జీతాలను పెంచాలని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శంషాబాద్ లోని ఒక హెూటల్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రెండవ ఏఎన్ఎం రాష్ట్ర ఆహ్వాన సంఘం సమావేశం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వైద్య రంగంలో అత్యంత విలువైన శ్రమ చేస్తున్న సెకండ్ ఏఎన్ఎం పట్ల ప్రభుత్వాల వైఖరి మారడం లేదని వీరితో విలువైన శ్రమను చేయిస్తూ ప్రభుత్వాలు గౌరవం పొందుతున్నది కానీ వీరి జీతాలు మాత్రం పెరగడం లేదని ఆయన విమర్శించారు. 10 సంవత్సరాలుగా 15 సంవత్సరాలుగా పనిచేసే తమ సర్వీసును మొత్తం కోల్పోయిన వీరికి రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపడం బాధాకరమని ఆయన ఆవేదన చెందారు రాబోయే కాలంలో రెండవ లను పరిమినెంట్ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన తెలిపారు. రెండవ ఏఎన్ఎం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఏఐటీయూసీ నాయకుడు రామాంజనేయులు మాట్లాడుతూ శ్రామిక మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మారాలని రెండవ శ్రమను గుర్తించి వారిని తక్షణమే పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నవంబర్ 17న రెండవ ఏఎన్ఎం రాష్ట్ర మహాసభలు శంషాబాద్‌లో జరుగుతాయని వీటిని విజయవంతం చేయాలని రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి దత్తు నాయక్ సామిడి శేఖర్ రెడ్డి కే చందు యాదవ్ వడ్ల సత్యనారాయణ రెండవ ఏఎన్ఎమ్‌లు పద్మ జయమ్మ అరుణ మణెమ్మ విజయలక్ష్మి సుజాత తదితరును పాల్గొన్నారు.

# నర్సప్పగూడలో డౌన్ సింద్రోమ్‌పై గర్భిణీలు, బాలింతలకు అవగాహన

● అంగన్‌వాడీ టీచర్లు శోభారెడ్డి, సువర్ణల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి హైజరై అవగాహన కల్పించిన జీమ్స్ మెడికల్ కళాశాల వైద్యులు




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ రమ్యకృష్ణ

నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో గురువారం ఐసిడిఎస్ అంగన్‌వాడీ టీచర్లు శోభారెడ్డి, సువర్ణల ఆధ్వర్యంలో ముచ్చింతల్ జీమ్స్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి వారి సహకారంతో చిన్నారుల్లో డౌన్ సింద్రోమ్‌పై బాలింతలు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిమ్స్ పిఢియాట్రిక్స్ పి.జి బృందంతో కలిసి వైద్యురాలు డాక్టర్ రమ్యకృష్ణ మాట్లాడుతూ ప్రతి వెయ్యి మంది చిన్నారుల్లో ఇద్దరు పిల్లలు డౌన్స్ సింద్రోమ్‌తో బాధపడుతున్నారని, జన్యుపరమైన రుగ్మతలతో బాధపడే వీరు సమాజంలో నిష్కళంకులుగా నిర్లక్ష్యం చేయబడతారని తెలిపారు. డౌన్ సింద్రోమ్‌తో బాదపడుతున్న పిల్లలను గుర్తించడానికి కొన్ని ఆధారాలను ఆమె వివరించారు. లాంటి వ్యాధితో బాదపడుతున్నవారికి వివిధ చికిత్సలతో పాటు హోమియోపతి మందులతో ఎలా నయం చేయవచ్చో డాక్టర్ రమ్య కృష్ణ వివరించారు. పిల్లల్లో వచ్చే ఎముకలు, కీళ్ల సంబంధించిన వ్యాధుల లక్షణాలు, వాటిని త్వరగా గుర్తించేందుకు అనువైన పరీక్షల గురించి ఆమె వివరంగా తెలిపారు. ఈ వ్యాధి పరిస్థితిని ముందుగానే గుర్తించడం వల్ల పిల్లలు, వారి కుటుంబాలలో వ్యాధి భారాన్ని తగ్గించడానికి ముందస్తు జోక్యం చేసుకోవచ్చని డాక్టర్ రమ్యకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానక గర్భిణీస్త్రీలు, బాలింతలు, జీమ్స్ వైద్యకళాశాల పిజి బృందంతో పాటు వైద్యురాలు డాక్టర్ భవ్య శిఖ, డాక్టర్ విరాజ్, అంగన్‌వాడీ టీచర్ శోభారాణి, పీజి విద్యార్థులు సుచి, అభినయ, రుఖియా, లహరి తదితరులు పాల్గొన్నారు..




కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీలు, బాలింతలు, అంగన్‌వాడీ టీచర్లు